1

# మన అనుదిన జీవితమునకు ఒక వాక్యభాగమును అన్వయించడం ఎలా

*ప్రారంభమునకు: ఒక వాక్య భాగమును అన్వయించునప్పుడు, "మన పనిలో, ఇంటిలో, సమాజంలో మన నడవడిక గురించి ఇది ఏమైనా చెప్తుందా?" అని మరియు "ఇది మన నైతిక ప్రవర్తన గురించి ఏమైనా చెప్తుందా?" అని చూడాలి.*

ఏం నమ్మాలి అన్న విషయమేగాకుండా, ఎలా జీవించాలో నేర్చుకునేందుకు కూడా క్రైస్తవులు బైబిలును చదువుతారు. క్రైస్తవుల అనుదిన జీవితం, వారి నైతిక నడవడికను గురించిన సూచనలను అందించే ఒక ప్రామాణికత బైబిల్లో కనబడుతుంది. ఆ ప్రామాణికతను మనం ఎలా తెలుసుకోగలం? రెండువేల సంవత్సరాల క్రితం ఇయ్యబడిన వాక్య బోధనలను ఈ నాటి ప్రపంచపు నైతిక విషయాలను మనం ఎలా అన్వయించగలం?

## బైబిలు మరియు క్రైస్తవ జీవితం

బైబిలు నిర్దేశించిన ప్రకారం క్రైస్తవులు జీవించాలి. బైబిల్లోని ఏ భాగం ప్రకారం? బైబిల్ అంతా కూడాను! అయితే బైబిల్లోని బోధ అంతయూ క్రైస్తవులను దిశానిర్దేశం చేయదు. పాత నిబంధన మనకు ప్రత్యక్షంగా అన్వయింపబడదు. మన క్రైస్తవ జీవితంలో ఇది కొంతవరకు ఉపకరిస్తుంది:

(1) దేవుడు కొన్ని నైతిక విషయాలను ఎలా వహిస్తాడన్న విషయాన్ని పాత నిబంధన ఆజ్ఞలు చెప్తాయి.

(2) దేవుడు మనుష్యులతో ఎలా వ్యవహరిస్తాడన్న విషయాన్ని ప్రత్యేకించి విధేయులను ఆశీర్వదించి అవిధేయులను శిక్షించుతాడు అన్న విషయాన్ని పాత నిబంధన చరిత్ర చెప్తుంది.

(3) తన ప్రజల జీవితాల్లో దేవుని విశ్వాసం ఎలా పనిచేస్తుందన్న విషయాన్ని పాత నిబంధన వ్యక్తులు చెప్పారు.

(4) పాత నిబంధన జ్ఞానసాహిత్యం సార్వత్రికంగా అన్వయించబడుతుందన్నది. ఇందులో సర్వజ్ఞానియైన పరిశుద్ధ దేవుని సన్నిధిలో ప్రజలు ఎలా నివసించాలో కనబడుతుంది.

(5) పాత నిబంధన ప్రవక్తలు అప్పటివారికి అందించిన సందేశం ఈనాటి మనకూ వర్తిస్తుంది.

మనం క్రొత్త నిబంధనకు వస్తే, అవి మొదటి శతాబ్దంలోని క్రైస్తవులకు ఉద్దేశించబడినట్టే, అవి మనకూ ఉద్దేశించబడినవి. కాబట్టి క్రొత్త నిబంధనలో వ్రాయబడినదంతయూ మనకు ప్రత్యేకంగా అన్వయించబడుతుందని చెప్పవచ్చు. ఎలా?

(1) సువార్తలు వర్తిస్తాయి. ఎందుకంటే అవి యేసుని గురించిన గాథను అందిస్తున్నాయి. మనం "ఆయన అడుగుజాడలను" అనుసరింపవలసియుంది (1 పేతురు 2:21) కాబట్టి ఆయన కార్యాలను మనం మాదిరిగా అనువదించాలి.

(2) సువార్తలు యేసుని బోధను అందిస్తున్నాయి. కాబట్టి అవికూడా మనకు వర్తిస్తాయి. ఆయన శిష్యులముగా మనమాయన బోధనలను అనుసరించాలి.

(3) అపొస్తలుల కార్యముల గ్రంథం వర్తిస్తుంది. ఎందుకంటే, సంఘం ఎలా ఆరంభించింది, ఎదిగింది అన్న విషయాలను ఇది చెప్తుంది. అలాగే ఇది సమర్పణ కలిగిన శిష్యుల చేత నడిపించబడిన ఉద్యమం గురించి చెప్తుంది. ఇది మనలను సమర్పణా సేవకు ప్రోత్సహిస్తుంది.

(4) పత్రికలు అన్వయిస్తాయి. ఎందుకంటే అవి క్రైస్తవులనుద్దేశించి వ్రాయబడ్డాయి. కొన్ని సంఘాల, వ్యక్తుల సమస్యల గురించి అవి వివరిస్తున్నా, వారికి చేయబడిన సూచనలు మనకు ప్రత్యేకంగా అన్వయించబడతాయి.

(5) ప్రకటన గ్రంథం వర్తిస్తుంది. ఎందుకంటే అంతిమ విషయాన్ని గురించిన కథను అది అందిస్తూ శ్రమలోనున్న క్రైస్తవులు నమ్మకస్థులై యుండునట్లు అది ప్రోత్సహిస్తుంది. కాబట్టి, ఇది దేవుడు, ఆయన ప్రజల అంతిమ విజయాన్ని స్పష్టంగా చూపిస్తూ మనలను ప్రోత్సహిస్తుంది.

మనం క్రొత్త నిబంధనను చదవడం ఆరంభిస్తుండగా, మనం చదువుతున్నది మనకు అన్వయించబడుతుంది అన్న భావనతోనే చదువుదాము. "పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను దేవునికి సమర్పించుకొనుడి" (రోమీయులకు 12:3) అని రోమాలోనున్న క్రైస్తవులకు చెప్పబడినప్పుడు మనకూ అదే విషయం చెప్పబడిందని మనం గుర్తుంచుకోవాలి. "పవిత్రమును, నిష్కళంకమునైన భక్తి ఏదనగా దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి ఇబ్బందిలో పరామర్శించడం" (యాకోబు 1:27) అని యాకోబు తన విశ్వాసులకు చెప్తుండగా, మనం కూడా ఇబ్బందిలోనున్న దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను పరామర్శించడం నేర్చుకోవాలి. "మనుష్యుల ఎదుట మీ మెప్పు ప్రకాశింపనియ్యుడి" (మత్తయి 5:16) అని యేసు తన శిష్యులకు చెప్తుండగా మనం కూడా మన వెలుగును ప్రకాశించేలా చూడాలి.

ఇలాంటి వచనాలు మనకు ప్రత్యక్షంగా అన్వయించబడతాయనే చెప్తుండగా, మనం సమాధానమియ్యవలసిన ప్రశ్నలు కొన్ని ఉన్నాయి.

- రోమీయులకు 12:1 విషయంలో మన శరీరములను దేవునికి పరిశుద్ధమైన సజీవ యాగముగా ఎలా అర్పించాలో చూడాలి. ఈ సూచనను అనుసరించునప్పుడు మనం ఏం చేయాలి?
- యాకోబు 1:27 విషయంలో "పరామర్శించడం" అంటే ఏమిటి? "పరామర్శించడం" అంటే వెళ్ళి చూసిరావడం మాత్రమే కాదన్న విషయాన్ని గుర్తించాలి. దీనర్థం, ప్రజల మీద శ్రద్ధ వహించడం, వారి అవసరతలు తీర్చడం. అంతేగాక మన పరామర్శ కేవలం విధవరాళ్ళ, అనాథులకు మాత్రమే పరిమితం చేయకూడదు. అయితే, వారినే యాకోబు ఎందుకు పేర్కొన్నాడంటే, ఆ రోజుల్లో సహాయవనరులు అవసరమైంది

ఎక్కువగా వీరికే. ఏదేని కారణం ఇబ్బందిలోనున్న ప్రతి ఒక్కరి నిమిత్తం యాకోబు 1:27 మనలను ప్రోత్సహిస్తుంది అని మనం చెప్పవచ్చు.

- మత్తయి 5:16 విషయంలో "మన వెలుగును ఎలా ప్రకాశింపజేస్తాము?" అని మనం ప్రశ్నించాలి. యేసే ఆ ప్రశ్నకు జవాబును అదే వచనంలో చెప్పారు. మంచి పనులు చేయడం ద్వారా మన వెలుగు ప్రకాశిస్తుంది, దాన్ని వ్యక్తిగతంగా అన్వయించునప్పుడు, "ఆ వెలుగు ప్రకాశించునట్లు నేను ఏ మంచి పనులు చేయాలి?" అని ప్రశ్నించుకోవాలి.

ఇటువంటి ప్రశ్నలకు సమాధానమియ్యడం అనేది క్రొత్త నిబంధన మొదటి పాఠకులకు వర్తించినట్లే మనకూ వర్తిస్తుందన్న సత్యాన్ని కాదనలేము. మొదటి పాఠకులు కూడా ఇలాగే ప్రశ్నలకు సమాధానాన్ని వెదకి సంపాదించుకునేవారు!

ఒక వాక్య భాగం ప్రత్యక్షంగా మనకు వర్తించదని తెలియజేస్తున్నప్పుడు, అది అన్వయించబడేందుకు మరోమార్గాన్ని వెదకాలి. కొన్నిసార్లు కొన్ని ప్రత్యేకమందికే తప్ప తమ అందరికీ అన్వయించలేని వాక్యభాగాలు క్రొత్త నిబంధనలో కనబడతాయి. కొన్నిసార్లు అక్షరార్థంగా తీసుకోలేని అలంకార రూపంలో చెప్పబడిన సూచనలను కొన్నింటిని చూస్తాము. క్రొత్త నిబంధనలోని కొన్ని సూచనలు ఇప్పుడు వాడుకలో లేని పురాతన ఆచారాలను ప్రతిబింబిస్తుంటాయి.

ఇటువంటి సందర్భాలలో, "ఈ వాక్య భాగం వెనుక క్రైస్తవులు సార్వత్రికంగా అనుచరించదగిన విషయం ఏదైనా ఉందా?" అని చూసి అన్వయించాలి. ఉదాహరణకు, అనేక దేశాలలో ఒకరినొకరు పలకరించుకునేటప్పుడు ముద్దులుపెట్టరు. అలాంటప్పుడు, "పవిత్రమైన ముద్దుపెట్టుకొని యొకనికొకడు వందనములు చేయుడి" (రోమీయులకు 16:16ఎ) అన్న వాక్యం ఎలా అన్వయించబడుతుంది? అటువంటప్పుడు ఆ ప్రాంతపు పలకరింపు విధానాన్ని అనుసరించి దీన్ని వ్యాఖ్యానించవచ్చు.

అయితే, ఆయా ప్రాంతపు ఆచార వ్యవహారాలు మన లేఖనాల వ్యాఖ్యానాన్ని ప్రభావితం చేయవు. ఉదహరణకు, అమెరికా మరియు ఇతర దేశాల్లో ఇప్పుడు పెళ్ళికాకుండానే సహజీవనం చేయడం సహజంగా కనబడుతుంది ఇటువంటి విధానాన్ని సమాజం ఖండించకపోయినా, బైబిలు ఖండిస్తుంది. ఆ సంస్కృతికి మార్పు అనేది ఒక తప్పు ఆచారాన్ని సరిచేయదు. అదేవిధంగా, కొన్ని దేశాల్లోని స్త్రీల హక్కులను గురించిన వాదం క్రొత్త నిబంధన బోధనలను తిరస్కరించేలా చేస్తుంది. భర్త భార్యకు శిరస్సు అని స్త్రీలు సంఘంలో బోధించకూడదన్న వాక్య బోధనను ఇది తిరస్కరిస్తుంది. వారి ఉద్దేశం ప్రకారం. ఈ బోధన కాలం చెల్లినబోధన, ఇందుకు విరుద్ధంగా, ఇంటిలో సంఘంలో స్త్రీ పాత్ర గురించి రెండువేల ఏళ్ళ క్రితం వాక్యం బోధించిన విషయాన్ని అది కొనసాగిస్తుంది. స్త్రీ పురుషుల మధ్యగల సంబంధమును ఈనాడు చూసే తీరు వాక్య బోధనను క్రైస్తవులు తిరస్కరించేందుకు కారణం కాకూడదు.

అయితే, బైబిలును, ప్రత్యేకించి క్రొత్త నిబంధనను క్రైస్తవ జీవితమునకు ఎలా అన్వయించగలము? ప్రాథమికంగా, మనం చదువుతున్న విషయాలు మనకు ప్రత్యక్షంగా అన్వయించబడుతున్నాయని భావించడం. "భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి" (ఎఫెసీయులకు 5:25) అని మనం చదువుతున్నప్పుడు, "అటువంటి ప్రేమను నేను

ఎలా చూపించగలను?" అని మనం ప్రశ్నించుకోవాలి. "ఒకని యెడల ఒకడు దయ కలిగియుండుడి" (ఎఫెసీయులకు 4:32ఎ) అన్న వాక్యం చదువుతున్నప్పుడు, "దయ అంటే ఏమిటి? దాన్ని ఎలా ఇతరులకు చూపించాలి" అని మనం ప్రశ్నించుకోవాలి. ఇటువంటి వాక్యాలకు ఈ మాట సరిపోతుంది. "దీనికి వ్యాఖ్యానం అవసరం లేదు. దీనికి అన్వయింపు కావాలి!"

## బైబిలు మరియు నైతికత

వాక్యమును మన అనుదిన జీవితమునకు అన్వయిస్తుండగా, సమాధానం రాబట్టవలసిన మరో ప్రశ్న ఏమంటే, "వాక్యమును నైతిక విషయాలకు ఎలా అన్వయిస్తాము?" ఈ ప్రశ్నకు సమాధానం అంత సులభంగా ఉండదు. ఈ విషయాలను బట్టి ఇది స్పష్టవుతుంది: (1) బైబిలును నమ్ముతామని చెప్పే కొందరు ఈనాటి సమాజానికి సరిపడే నిర్దిష్ట నైతిక విషయాలు ఇందులో లేవు అని వాదిస్తుంటారు. (2) ఈ నవీన కాలంలో ఎదురయ్యే నైతిక విషయాలు బైబిలు కాలమునకు పరిచయంలేనివి. ఉదాహరణకు, మనుష్యుల క్లోనింగు గురించి తప్పని, లేదా సరియని పౌలు చెప్పడం లేదు. (3) నైతికత విషయంలో అనగా "అణుకువ స్వభావం" (1 తిమోతి 2:9; KJV) వంటి నైతికత విషయాల్లో వాక్యం ఆశిస్తున్న వాటినే వాక్యం నమ్మేవాళ్ళు విభేదిస్తుంటారు. (4) కొన్ని వాక్య అవసరతలు – "నీ కుడికన్ను నిన్ను అభ్యంతర పరచినయెడల దాన్ని నీ యొద్దనుండి పెరికిపారవేయుము" (మత్తయి 5:29) – వంటి అవసరతలు అర్థం చేసుకోవడానికి అన్వయించుకోవడానికి కష్టతరంగా ఉంటాయి.

ఈ కష్టాలు ఉన్నప్పటికి మనకు ఎదరవుతున్న నైతిక ప్రశ్నలకు జవాబును నేటి క్రైస్తవులు ఎలా కనుగొనగలరు? పరిశుద్ధ జీవితమును జీవించుటకు అవసరమైన బైబిలు ఉపదేశమును అన్వయించుకొనుటకు ఎలాంటి మార్గదర్శక సూచనలు ఉన్నాయి?

### మన నిమిత్తమైన దేవుని నైతిక ప్రామాణికత బైబిల్లో కనబడుతుంది

బైబిలు దైవజనుని ప్రతి సత్కార్యం నిమిత్తం సిద్ధపరుస్తుంది (2 తిమోతి 3:16, 17), కాబట్టి వాక్యాన్ని నమ్మే మనం నైతిక విషయాల్లో సూచనల కోసం బైబిలును చూడాలి. ఈనాటి మనకు నైతిక సూచనలను అందించే బైబిలు భాగం ఏది?

*పాత నిబంధన మరియు క్రైస్తవుడు.* పాత నిబంధన కొట్టివేయబడింది కాబట్టి పాత నిబంధన విధులు మనకు ఈనాడు ప్రత్యక్షంగా వర్తించవు అని మనం గుర్తుంచుకోవాలి (చూడండి ఎఫెసీయులకు 2:14). అయితే, క్రొత్త నిబంధనలోని నైతిక నిమాయలు, విధులు పాతవాటికి మరింత విరుద్ధంగా ఉండవు. ఏదేని ఒక కార్యమును అనైతికం అని మోషే ధర్మశాస్త్రం ఖండిస్తుంటే, దేవుడు ఆ కార్యాన్ని ఈనాటికి ధర్మవిరుద్ధమైనదిగానే ఎంచుతున్నాడని భావించాలి.

అంతేగాక, మనం పాత నిబంధననుండి కొన్ని పాఠములను నేర్చుకోవాలని క్రొత్త నిబంధన చెప్తుంది (రోమీయులకు 15:4; 1 కొరింథీయులకు 10:11). పాత నిబంధన వ్యక్తుల పనుల ద్వారా నైతిక పాఠాలను నేర్చుకునేముందు మనం జాగ్రత్తగానుండాలి. పాత నిబంధన వ్యక్తులు చేసినది మంచిది లేదా చెడ్డది అని చెప్పకుండా వారు ఏం చేశారన్న

విషయాన్నే బైబిలు పాత నిబంధన వృత్తాంతములు చెప్తున్నాయి. ఉదాహరణకు, ఈనాటి యువతులకు పాఠముగా వష్తిని లేదా ఎస్తేరును (ఎస్తేరు గ్రంథంనుండి) చెప్పాలా అని ముందుగా మనం ఆలోచించాలి. సాధారణంగా, పాత నిబంధన వ్యక్తుల పనులు వారు ఉన్న కాలంలోని ధర్మశాస్త్రమునకు సంబంధించి విమర్శించి చూడాలి. దానిలో నెగ్గిన పనులనే మంచి ఉదాహరణగా అనుసరించదగ్గ మాదిరిగా ఎంచవచ్చు.

ఒక దైవావేశిత క్రొత్త నిబంధన గ్రంథకర్త పాత నిబంధనలోని ఒక సంఘటన లేదా విధిని ఉపయోగించే క్రైస్తవులు ఎలా జీవించాలో చెప్తుంటే, ఆ పాత నిబంధన సంఘటననుసరించి మనమూ ఈనాడు దాన్ని చెప్పవచ్చు. లేనియెడల పాత నిబంధనలోని దానికీ ఈనాటి వారు కట్టుబడిలేరు.

*క్రొత్త నిబంధన మరియు క్రైస్తవుడు.* మరోవైపు క్రొత్త నిబంధన క్రైస్తవులు దేవున్ని ఎలా సంతోషపెట్టాలో చెప్పేందుకే ఇయ్యబడింది. కాబట్టి, క్రొత్త నిబంధనలోని ప్రతి వాక్యమూ అనుదిన జీవితానికి సూచనగా ఇయ్యబడింది. సువార్తలలో యేసుని జీవితం మాత్రమే కాదుగాని, ఆయన బోధనలు కూడా ఇయ్యబడ్డాయి. ఈ విషయాలన్నీ సంఘ విశ్వాసులచేత వ్రాయబడి ఆది సంఘాలలో బోధన నిమిత్తం ఇయ్యబడ్డాయి. అవి క్రీస్తు శిష్యులు ఎలా జీవించాలి, తమ గురువుని ఎలా అనుసరించాలో సూచించుటకు ఇయ్యబడ్డాయి.

నైతిక సూచనలు అపొస్తలుల కార్యముల గ్రంథంలో కొంచమే కనబడుతున్నా, ఆది క్రైస్తవుల సమర్పణను ఇది చిత్రీకరిస్తుంది. వీరి నడవడికి తరువాతి తరంలోని దేవుని సంఘాలవారికి అనుసరణీయంగా ఉంది. అలాగే క్రైస్తవులు దేవుని ఎదుట నమ్మకస్థులై జీవించునట్లు సహాయపడేందుకు పత్రికలు వ్రాయబడ్డాయి. వీటిని నైతిక మరియు ప్రవర్తనానుసార విషయాలు విస్తారంగా ఇయ్యబడ్డాయి. అలాగే ప్రకటన గ్రంథం కూడా అనైతికతకు వ్యతిరేకంగా బోధిస్తుంది (చూడండి ప్రకటన 21:8). కాబట్టి నైతిక ప్రవర్తన విషయాల్లో క్రైస్తవులు ఎలా జీవించాలని దేవుడు కోరుకుంటున్నాడో తెలుసుకునేందుకు మనం క్రొత్త నిబంధన అంతటిని చదవాలి.

## దేవుని నైతిక ప్రామాణికత సంపూర్ణత్వములో ఉంది

ఏ విషయమూ అన్ని సందర్భాల్లోనూ ఖచ్చితంగా మరియు సంపూర్ణంగా తప్పుగా ఉండవని నైతిక శాస్త్ర బోధకులు చెప్తుంటారు. ఒక విషయం తప్పు లేదా సరి అనేది ఆ సందర్భం మీద ఆధారపడి యుంటుందని వారు చెప్తుంటారు. వ్యభిచారం అనేది ఎక్కువ సందర్భాల్లో తప్పు అని వారు అంగీకరిస్తారు. కానీ, అది కొన్ని సందర్భాల్లో సమర్థనీయమే కాబట్టి అది పాపం కాదు అని వారు వాదిస్తుంటారు, అబద్ధమాడకూడదు లేదా హత్యచేయడం అనేవి తప్పు అయినా, ఆ సందర్భాలననుసరించి వాటిని పరిగణించాలని చెప్తుంటారు. వారి ప్రకారం, సంపూర్ణ సత్యాలు లేవు.[1]

వీరి వాదనను సమర్థించే మరో వాదమేమంటే, కాలం, ఆచారాలు మారుతుండడం. దేవుని విధులను అన్వయించునప్పుడు వీరు ప్రస్తుతం మన ముందున్న కాలపు పరిస్థితులను చూసి ఇప్పటివారికి క్రొత్తగానున్న విధులను ప్రక్కన పెడుతుంటారు.

నిజానికి మారిపోతున్న ఆచార సంప్రదాయాలు దేవుని వాక్య అన్వయింపు పై ప్రభావం చూపుతున్నా, దేవుని వాక్య నైతిక విధులను గురించి ఆలోచించునప్పుడు ఇందులో నైతిక

ఖచ్చితత్వము కొంత ఉందని మనం గుర్తించాలి. బైబిలును మన మార్గదర్శకంగా మనం అంగీకరిస్తున్నప్పుడు, కాలం, పరిస్థితులు, ప్రదేశాలు మారిపోయినా, కొన్ని విషయాలు ఇప్పటికీ తప్పే అన్న సత్యాన్ని మనం గుర్తించుకోవాలి. హత్యచేయడం, అబద్ధమాడడం, దొంగతనం చేయడం, వ్యభిచారం చేయడం వంటివి ఎప్పటికీ తప్పులే, అవి ఇప్పటికీ అనైతికమైనవే!

నైతిక ఖచ్చితత్వమునకు ఉదహరణగా, స్వలింగ సంపర్కం గురించి వాక్యం ఏం చెప్తుందో చూద్దాము. మధ్యకాలంలో స్వలింగ సంపర్కం అనేది ఒక ప్రత్యామ్నాయ జీవనవిధానంగా గుర్తించి దాని చట్టబద్ధత కోసం ఎంతోమంది కోరుతున్నారు. అయితే స్వలింగ సంపర్కం అనేది పాపం అని బైబిలు ఖచ్చితంగా చెప్తుంది (లేవీయకాండము 18:22; 20:13; రోమీయులకు 1:26, 27).[2] స్వలింగ సంపర్కం అనేది వ్యభిచారమంత భయంకర పాపం కాదని క్రైస్తవులు అంగీకరించవచ్చు. అలాగే, పాపులందరిని, స్వలింగ సంపర్కులను కూడా ద్వేషించకుండా ప్రేమించాలని క్రైస్తవులు గ్రహించాలి (వారి పాప కార్యములను మాత్రం ద్వేషించాలి). మనం బైబిలును నమ్ముతున్నాం కాబట్టి, స్వలింగ సంపర్కం అనేది పాపం అన్న వాక్య బోధనను మనం అంగీకరించాలి.

**దేవుని వాక్యం నుండి సూత్రముల అన్వయింపును దేవుని నైతిక ప్రామాణికత కోరుతుంది**

కొన్ని ఆచారముల విషయంలో, “అది తప్పు, ఎందుకంటే అది పాపం అనే వాక్యం స్పష్టంగా చెప్తుంది” అని మనం నిస్సందేహంగా చెప్పవచ్చు. అయితే, ప్రతి నైతిక విషయాన్ని, లేక ప్రశ్నను అలా సులభంగా చెప్పలేం. ఎందుకు?

ఒక సమస్య ఏమంటే, బైబిలు ఆయా సందర్భాల్లో ఇచ్చిన సూచనలకు ఇప్పుడు అవి లేకుండా ఆ సందర్భాలు మనుగడలో లేవు. క్రొత్త నిబంధన కాలంలో చెల్లిన సూచనలు కొన్ని ఉన్నాయి. ఉదహరణకు బానిసలు, బానిస యజమానుల గురించిన విషయాలు, బానిసత్వం ఉనికిలోని ప్రాంతాల్లో ఆ సూచనలను ఎలా అన్వయించగలం? అలాగే, బైబిలు నేరుగా చెప్పిన ఈనాటి కాల నైతిక సమస్యలలో ఒకటైన పేకాట గురించి ఏమిటి? పేకాటను ఖండిస్తూ వాక్యంలో ఏ సూచనలేదు. కాబట్టి పేకాట దేవునికి అంగీకారమేనని మనం ముక్తాయించగలమా? అంతేగాకుండా, లేఖనాలలో తిన్నని సమాధానం పొందలేని ప్రశ్నలను ఆధునిక సాంకేతికత అందిస్తుంది. (1) వాక్యం యుద్ధములను ప్రత్యేకంగా ఖండ ించదు. అలాగని క్రైస్తవుడు న్యూక్లియర్ యుద్ధములను, బాంబులతో నాశనం చేయడాన్ని సమర్థించవచ్చా? (2) హత్య తప్పే. కానీ వైద్య పరిశోధనల నిమిత్తం మానవ పిండములను నాశనం చేయడం తప్పు కాదా? (3) మానవ క్లోనింగులో తప్పేమిటి? (4) నవీన ఆవిష్కృతములైన ఆటోమొబైల్, కంప్యూటర్, ఇంటర్‌నెట్‌వంటివి నైతిక సమస్యలను తేవడం లేదా? అలాంటప్పుడు వాటినెలా పరిష్కరించగలం?

ఇటువంటి విషయాలపై వాక్యం సూటిగా చెప్పడంలేదు కాబట్టి, దేవుని వాక్యాన్ని అనుసరించే క్రైస్తవులు ఇటువంటి విషయాలను చెప్పే వాక్య సూత్రములను చూడాలి.

మనం వాక్యంను చదువునప్పుడు, *అందులోని ప్రత్యక్ష సూచనలపైనే గాకుండా, అందులో అంతర్లీనంగా ఉండే పరోక్ష సూచనలను కూడ మనం గమనించాలి.* ఈ తరహా అలవాటువలన నైతిక విషయాలను వాక్య భోదనను మనం అన్వయించగలం.

*మొదటిగా, వాక్య సూత్రములను గురించి ఆలోచించడం అనేది సమస్యకరంగా ఉన్న వాక్యములను అన్వయించేందుకు సహాయపడుతుంది.* యేసు, ఆటంకపరిచే కన్నును పెరికి వేయుమని, చేతిని నరికి వేయుమని చెప్పినా, ఆ వాక్యాన్ని అక్షరార్థంగా తీసుకోరాదన్న విషయం మనకందరికీ తెలిసిందే! (మత్తయి 5:29, 30; మార్కు 9:43-48; KJV), ఆ అలంకార భాషద్వారా ఆయన ఒక సూత్రమును నేర్పిస్తున్నారు. మనలను ఏదైనా పాపమునకు ప్రేరేపిస్తుంటే, అది ఎంత ప్రియమైనదైనా, వాళ్లనుండి మనం తప్పుకోవాలి, వదులుకోవాలి. ఆ సూత్రం మోహం అనే సమస్యకే గాకుండా, క్రైస్తవుని పాపమునకు దారితీయు ప్రతివారిని సందర్భమునకు వర్తిస్తుంది. అలాగే "ఒకడు ఒకమైలు దూరము రమ్మని నిన్ను బలవంతము చేసినయెడల వానితోకూడా రెండు మైళ్లు వెళ్లుము" (మత్తయి 5:41) అని యేసు చెప్పినప్పుడు, ఆయన చెప్పే సూత్రమిదే: మనమేదైనా చేయుటకు బలవంతం చేయబడినప్పుడు దాన్ని చేయాలి. దాన్ని ఇష్టపూర్వకంగా రెండింతలు చేయాలి. అలాగే, "అలాగైతే కైసరువి కైసరునకును దేవునివి దేవునికిని చెల్లించుడని" (మత్తయి 22:21) యేసు చెప్పిన మాటల ద్వారా ఒక సూత్రాన్ని నేర్పిస్తున్నారు; మన ప్రభుత్వ అధికారులకు ఇవ్వవలసిన గౌరవాన్నిస్తూ, మన పన్నును విధిగా చెల్లించాలి.[3]

*రెండవదిగా, వాక్య సూత్రాల మీద అవగాహన కలిగియుండడం అనేది బైబిల్లో ప్రత్యేకంగా చర్చించబడిన నైతిక విషయాలను గ్రహించేలా సహాయపడ్తుంది.* బైబిల్లో పేకాట అనేది ప్రత్యేకంగా ఖండింపబడలేదు గాని, పేకాట కొన్ని వాక్య సూత్రాలను అతిక్రమిస్తుందని మనం చెప్పవచ్చు. (1) ప్రతి వ్యక్తి కష్టపడి సంపాదించుకోవాలన్న వాక్య సూచనను అతిక్రమిస్తుంది. ఎందుకంటే, పేకాట ఆడువారు ఏ కష్టం పడకుండానే సంపాదించుతారు. (2) ఇది దాంపత్యము యొక్క సూత్రమును అతిక్రమిస్తుంది. ఎందుకంటే, పేకాట ఆడువాడు దాన్ని త్యజించి ఏదియు పొందడం లేదు. (3) ఇది నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము అన్న వాక్య సూత్రమును అతిక్రమిస్తుంది. ఎందుకంటే, పేకాట ఆడి గెల్చినవాడు తన తోటివాని కష్టార్జితమును అన్యాయముగా లాక్కుంటున్నాడు.

*మూడవదిగా, బైబిల్లో కనబడే వాక్య సూత్రములను కనుగొనడం ద్వారా నవీన సాంకేతికతకు సంబంధించిన నైతిక ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయి.* ఒక ఆటోమొబైల్ వాడకాన్ని క్రైస్తవుడు ఎలా నడిపించాలన్న విషయమై బైబిలు ఏమైనా చెప్తుందా? ఇతర వాక్య సూత్రములు వాహన బోధనను గురించి చెప్తున్నాయి: (1) క్రైస్తవులుగా మనం ప్రదేశక విధులను అనుసరించాలి. (2) ఇతరులపట్ల మన ప్రేమను మనం వ్యక్తం చేయాలి. ఇందువలన మనం అజాగ్రత్తగా, లెక్కలేని విధంగా డ్రైవింగు చేయలేము. (3) మనుష్య జీవిత విలువను మనం గ్రహించాలి. అప్పుడు, మనకు, ఇతరులకు, ప్రమాదకరంగా మనం డ్రైవింగ్ చేయలేము. అదేవిధంగా, మానవ జీవిత విలువను గురించిన వాక్య సూత్రమును ఉపయోగించి గర్భస్రావం, సునాయాస మరణం, పరిశోధన నిమిత్తం పిండం, శుక్రకణాలను ఉయోగించడం, క్లోనింగు వంటి నైతిక ప్రశ్నలకు సమాధానాలను రాబట్టడం.

*నాల్గవదిగా, వాక్య సూత్రములను కనుగొనడం ద్వారా ఆచారాలు మారినప్పుడు నైతిక నిర్ణయాలు తీసుకునేందుకు ఇది ఉపకరిస్తుంది.* వాక్య సూత్రములు కాగితాలు మారినా, ప్రదేశాలు మారినా మారవు గాని ఆచారాలు, సంప్రదాయాలు మారిపోతుంటాయి. కొన్ని నిర్దిష్ట సూత్రములను మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అన్వయించవచ్చు. మొదటి

శతాబ్దంలోని స్త్రీలు "అణకువ" గల వస్త్రధారణను కలిగియుండాలని బోధింపబడ్డారు (1 తిమోతి 2:9; KJV). కానీ ఈ "కుటుంబం" అనేది కాలాలకు ప్రదేశాలకు మారుతూ వచ్చింది. అదేవిధంగా క్రైస్తవులు లోకాశలను త్యజించాలి (రోమీయులకు 12:1, 2; యాకోబు 1:27బి). అయితే ఈ లోకత్వం అనేది అన్ని ఆచార వ్యవహారాలతో ఒకేలా ఉండదు. 20వ శతాబ్దం ఆరంభంలో అమెరికాలో పేకాట ఆడడం, సినిమాలకు వెళ్ళడం అనేది లోకంలో ఉండడంగా పరిగణించబడింది. ఈ రోజున కొంతమంది ఆ లోకమును తమలోనే, తమ మధ్యలోనే పెట్టుకుంటున్నారు.[4] క్రైస్తవులు తమ పనులు, ఆచార వ్యవహార పరిస్థితులతో మంచి ప్రభావం చూపేవారుగా ఉండగా, వారి "వెలుగు" మనుష్యుల ఎదుట ప్రకాశింపనైయుండగా (మత్తయి 5:14-16) మన ప్రభావమును ఆటంకపరచేవి ఆయా సందర్భాలను బట్టి యుంటాయి.

ఆచార వ్యవహారాలు మారుతున్నప్పుడు, క్రైస్తవులు బైబిల్లో చెప్పబడిన "నియమాలకు" కట్టుబడియుండనక్కరలేదు. అలాగని ప్రతి బంధకాలను మనం త్రోసివేయకూడదు. "నేను ఏ నియమ నిబంధనలకు కట్టుబడిలేను కాబట్టి నేను ఎలాంటి నియమాలకు లోబడి జీవించనక్కర్లేదు" అని అనకూడదు. అందుకు బదులుగా, "ఈ సందర్భంలో, ఈ సంప్రదాయ నేపథ్యంలో, ఈ కాలంలో ఏ వాక్యసూత్రములు అన్వయించబడతాయి? వాటి విషయమై నేను ఏం చేయాలి?" అని మనం ప్రశ్నించుకోవాలి. అప్పుడు మనం ఆ ప్రమాణికతను అనుసరించి నడుచుకోగలుగుతాము. ఆచార వ్యవహారాలు మారుతుంటాయి. కానీ వాక్య సూత్రములు మారవు. మనస్సాక్షిగల స్థిర విశ్వాసులు వాక్యములు వాక్యసూత్రములను ఎరిగి వాటిని పరిస్థితులకు అనుగుణంగ ఎలా అన్వయించాలో ఎరిగియుంటారు. మరోమాటలో చెప్పాలంటే "యాభైఏళ్ళ క్రితం లోకానుసారం అని ఏ పనులు చెప్పబడ్డాయి?" అని మనం ప్రశ్నించకుండా, "ఈ రోజున లోకానుసారమైనవి అని ఏది ఎంచబడుతుంది? అదిఏదైనా దాన్ని నేను త్యజిస్తాను" అని అనుకోవాలి.

*అయిదవదిగా, బైబిల్లో చెప్పబడిన సంబంధాలు ఈనాటి ప్రపంచమునకు సాదృశ్యముగానున్నాగాని, వాటి నిమిత్తం బైబిల్లో ఇయ్యబడిన సూచనలు అందులోని సూత్రములను మనం అనుసరించాలి.* ఉదాహరణకు, బానిస/యజమాని సంబంధం ఈనాటి ప్రపంచంలో సాధారణంగా కనిపించదు. ఇందుకు బదులుగా ఇదే సంబంధమైన అధికారి - ఉద్యోగి సంబంధం బైబిలు కాలంనాటి యజమాని/బానిస సంబంధమునకు సాదృశ్యముగా కనబడుతుంది. కాబట్టి, బానిస/యజమానులకు ఇయ్యబడిన సూచనలు అధికారి/ఉద్యోగులకు కూడా అన్వయించబడుతుంది. అయితే, ఆ సూత్రములు వెనుకనున్న సూత్రములు అనగా, ఒకరిని ఒకరు గౌరవించుకోవడం. మన బాధ్యతలను నిర్వర్తించడం, ఇతరులకు మేలుచేయడం వంటివి అనేవి వాక్యంలో లేకపోయినా అన్వయించబడతాయి.

వాక్య సూత్రముల మీద ఆధారపడి నైతిక నిర్ణయాలు, నడవడిక ఉండాలన్న విషయం ప్రాధాన్యంగా ఎంచబడాలి. నైతిక విషయంలో దేవుని వాక్య మార్గదర్శకం అనేది నియమాలపట్టిక కంటెను సూత్రములను ఎరిగియుండడం ద్వారా అందించబడుతుంది.

### క్రైస్తవుల చేత అన్వయింపబడుటకే దేవుని నైతిక ప్రామాణికత యున్నది

క్రొత్త నిబంధనలోని నైతిక ఆవశ్యకతలు మానవుల నిమిత్తం ఇయ్యబడ్డాయి.

ఉదాహరణకు, ఒక వ్యక్తి తనకు తాను "ఇహలోక మాలిన్యము తనకంటకుండా తన్ను తాను కాపాడుకొనుటయే" నిజమైన భక్తి అని యాకోబు చెప్తున్నాడు (యాకోబు 1:27). కాబట్టి ఆ అవశ్యకములకు అనుగుణంగా ప్రతి విశ్వాసి జీవించాలి.

అలాగే, ఒకరియెడల ఒకరు నమ్మకముగా జీవించునట్లుగా క్రైస్తవులు ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలని మరియు బహిరంగంగా పాపం చేసే శిష్యుల విషయంలో ఎలా వ్యవహరించాలన్న విషయమై క్రొత్త నిబంధన చెప్తుంది (చూడండి యాకోబు 5:19, 20; గలతీయులకు 6:1, 2; మత్తయి 18:15-17; 1 కొరింథీయులకు 5). మనం మన నిమిత్తమై బాధ్యులము, మన నడవడికను గురించి దేవునికి మనం లెక్క అప్పగించుకోవాలి.

వీటన్నిటినుండి మనం గుర్తించేదేమంటే, దేవుని పిల్లలముగా, మన పరిస్థితులతో మన బాధ్యత గురించి మనం నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ బాధ్యత మనకున్నాయని గుర్తిస్తున్నాం. సంఘంలోనున్న బహిరంగ పాపం విషయం సంఘం విమర్శ చేయాలి. కొన్ని సంఘాలలోనున్న నైతిక సమస్యల విషయమై బోధకులు దేవుని వాక్యాన్ని అన్వయించి చెప్పాలి. బైబిలు బోధనకు అతీతంగా సంఘానికి కట్టడను, నియమాలను నియమించే అధికారం ఏ సంఘానికి, వ్యక్తులకు లేదు.

క్రైస్తవులకు ఈ సత్యం ఏమర్థమవుతుంది? ఇందువలన మనం పిలువబడిన ఉన్నత పిలుపునకు అనుగుణంగా పిలపుకు తగినట్లుగా మన గౌరవాన్ని పెంచే విధంగా జీవించేందుకు దేవుడు మనలను నియమించాడని అర్థమవుతుంది (ఎఫెసీయులకు 4:1-3). మనం జీవించేందుకు దేవుడు కొన్ని కట్టడులను మనకు నియమించాడు. వాటికి అతీతంగా మరిన్ని కట్టడులు ఎవరూ చేయకూడదు. దేవున్ని సంతోషపెట్టేందుకు మనం ఎలా జీవించాలని దేవుడు కోరుకుంటున్నాడో కనుగొనేందుకు మనం లేఖనాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. మనం కనుగొన్న వాక్య సూత్రములకు తగినట్లుగా మనం జీవించాలి.[5]

### దేవుని నైతిక ప్రమాణికత సవాలుగా ఉంటుంది

మన అనుదిన జీవితంలో ఎలా జీవించేందుకు దేవుడు ఆశిస్తున్నాడన్న విషయాన్ని నిర్ధారించేందుకు క్రైస్తవులుగా మనకు పూర్తి స్వేచ్ఛ ఇయ్యబడితే, సువార్త ఆవశ్యకతలను మనం తక్కువ అంచనావేసిన వారమవుతాము. అంటే, వాక్య సత్యాలను మన జీవితాలకు అన్వయించేందుకు మన స్వంత ప్రాధాన్యతలను ఇస్తే, మన జీవితాన్ని సులభతరం చేసుకున్నవారమవుతాము.

లేఖనాలను తప్పుగా అన్వయించేందుకు ప్రజలు చేసే ఒక తప్పు ఏమంటే వాక్య బోధనను ఇతరత్రా వాటితో మిళితంచేసి ఇటువంటి వ్యాఖ్యాలను చేస్తుంటారు:

- "తనకున్న సమస్తమును విడిచిపెట్టి పేదలకు పంచి తనను అనుసరించమని యేసు యువకుడైన అధికారితో చెప్పాడు [మత్తయి 19:16-22], *కానీ ఆయన సూచనలు మనకు నిజంగా అన్వయించవు. ఆయన్ను అనుసరించేందుకు మనం అన్నీ వదులుకోవాల్సిన పనిలేదు.*"
- "మన స్వంత వారిని ద్వేషిస్తే తప్ప మనమాయన శిష్యులము కాలేము అని యేసు చెప్పారు [లూకా 14:25-27], *కానీ ఆయనపట్ల మనకున్న ప్రేమ అంత బలంగా*

*ఉండాలన్నది ఆయన అర్థం కాదు.”*

- “మనం దేవున్ని పూర్ణ హృదయంతో, పూర్ణాత్మతో, పూర్ణబలముతో ఆరాధించాలి అని యేసు చెప్పారు [మత్తయి 22:37], *కానీ, మనకున్నదాంతో, మనం దేవున్ని ప్రేమిస్తే అది చాలు.”*
- “ఆది క్రైస్తవులు తమకున్నవాటిని అమ్మి అందరూ సమానంగా పంచుకున్నారు [అపొస్తలుల కార్యములు 2:44, 45], *కానీ. ఆ మాదిరిని మనం అనుసరించాల్సిన పనిలేదు. దీనికి బదులు, ప్రభువు దినాన మనం కొంచెం కానుక వేస్తాము.”*
- “ఆది క్రైస్తవులు ప్రతి చోటనూ సువార్తను అందించారు [అపొస్తలుల కార్యములు 8:4], *కానీ ఆ మాదిరిని మనమలా చేయలేం, చెప్పాల్సిన అవసరంలేదు.”*
- “జీవించునది నేను కాను, క్రీస్తే నాయందు జీవిస్తున్నాడు అని పౌలు అన్నాడు [గలతీయులకు 2:20], *కానీ దేవున్ని సంతోషపరిచేందుకు మనమూ అలా అనాల్సిన పనిలేదు.”*

ఈ వాక్యాలలో కొంత నిజముంది. క్రీస్తును అనుసరించేందుకు మనకున్నదంతా అమ్మి పేదలకు ఇచ్చేయాలని దేవుడు మనల్నుండి ఆశించడం లేదు. అపొస్తలుల కార్యములు 2ను సరిగా అన్వయిస్తే సాధారణ పరిస్థితుల్లో క్రైస్తవులు తమకున్నదంతా అమ్మి పేదలకు ఇచ్చేయాల్సిన అవసరత లేదు అని చెప్పవచ్చు.

వాక్యములు అర్థరహితంగా వచ్చేలా వాటిని వివరించకూడదు అన్నది ఇక్కడ పాఠం. మనం ప్రతిదీ ఇచ్చివేయాలని దేవుడు కోరుకోవడంలేదు కాబట్టి క్రైస్తవులుగా నుండుటకు దేన్నైనా విడిచిపెట్టేయాలని ఆయన ఆశించడం లేదు అని ముక్తాయించవచ్చు, కానీ అది తప్పుడు ముక్తాయింపు.

క్రీస్తుని ఆవశ్యకతలను ఇతరవాటితో మిళితం చేసే బోధనకు పరిష్కారమంటే, ఇంతకుముందు చెప్పబడిన వాక్యభాగములు ఒక వాక్య సూత్రమును ఏర్పరుస్తున్నాయి: క్రైస్తవులు క్రీస్తునకు సంపూర్తిగా సమర్పించుకోవాలి. ఆ సమర్పణ ఎలా వ్యక్తీకరించబడాలన్నది ఆ సందర్భాన్నిబట్టి ఆధారపడియుంటుంది. కానీ అది అన్నివేళలా వ్యక్తం చేయబడాలి. కొన్నిసార్లు మన తోటి క్రైస్తవులు అవసరతలో ఉన్నప్పుడు, మన వస్తువులు అమ్మి వారికి సహాయపడవలసిన పరిస్థితి ఉన్నప్పుడు అలా చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో క్రీస్తును అనుసరించేందుకు మన సమస్తాన్ని వదులుకోవాల్సిన పరిస్థితి రావచ్చు, ఎవరూ నిజాయితీగా ఉండనప్పుడు మనమే నిజాయితీగా ఉండవలసిన అవసరం రావచ్చు. ఒక్కోసారి మన విశ్వాసం నిమిత్తం మనం చనిపోవలసిన పరిస్థి రావచ్చు. దేవున్ని సంతోషపెట్టేందుకు, ఎటువంటి సమర్పణ అవసరమైనా దాన్ని సవాలుగా స్వీకరించే సమర్పణ కలిగియుండాలి. మన అనుదిన జీవితమునకు వాక్య సూత్రములను అన్వయించునప్పుడు, సువార్త ఆవశ్యకతలు అస్పష్టం చేయకుండ జాగ్రత్తపడాలి.

## ముగింపు

మనం ఎలా జీవించాలని దేవుడు కోరుకుంటున్నాడో తెలుసుకునేందుకు క్రైస్తవులముగా మనం బైబిలునే చూస్తాము. దేవుని వాక్యమును మన అనుదిన జీవితమునకు, నైతిక

విషయములకు అన్వయించునప్పుడు అనేక క్లిష్ట ప్రశ్నలు తలెత్తుతాయని మనం గమనించగలం. వీటిని చేయడం ద్వారా ఆ ప్రశ్నలకు సమాధనం ఇయ్యగలం: (1) బైబిల్లో దేవుని నైతిక ప్రామాణికత మాదరిని గుర్తించండి. (2) దేవుని ఆవశ్యకతలు ఖచ్చితత్వముల్లోనే ఉన్నాయని గుర్తించండి. (3) దేవుని వాక్యంలో చెప్పబడిన నైతిక సూత్రములను అర్థంచేసుకుని అన్వయించండి. ఆజ్ఞలకంటెను సూత్రములనే చూడండి. (4) నైతిక ప్రశ్నలు ఎదురైనప్పుడు మనం ఏం చేయాలన్న విషయమై నిర్ణయించేందుకు మన భాద్యతను గుర్తించండి. (5) సువార్త ఆవశ్యకతల సవాలును త్రోసివేయకండి.

ఈ సూచనలను అనుసరించడం ద్వారా, “భళా, నమ్మకమైన మంచి దాసుడా!” (మత్తయి 25:23) అని మనం ప్రభువు చేత అనిపించుకునే విధంగా జీవించగలం.

---

సూచనలు

[1]“సంపూర్ణమైనవి అనేవి లేవు” అనేది వివాదాస్పదం, ఎందుకంటే అదే సంపూర్ణ ప్రతిపాధన. [2]ఆదికాండం 19:1–26–లోని సొదొమీయులు మరియు న్యాయాధిపతులు 19–21లోని గిబియా వారి చెడుతనం గురించిన ఉదాహరణలు చూడండి. క్రొత్త నిబంధనలో చూడండి 1 కొరింథీయులకు 6:9, 10; 1 తిమోతి 1:10. [3]బహుశా ఇందులో ఇంకనూ ఉంది. ఇది అమెరికన్లు పిలిచే “సంఘం మరియు ప్రభుత్వాల మార్పు తేడా” అన్న వాక్యమును సూచిస్తుంది. ఇది క్రీస్తు రాజ్యము ఈ లోక రాజ్యం కాదని, “కైసరు రాజ్యమునకు” విరుద్ధమైనదని బోధిస్తుంది. [4]ఈనాటి క్రైస్తవుల ఆలోచన ప్రకారం, పేకాట సరదాకోసం ఆడడమా, డబ్బుకోసం ఆడడమా అని అలాగే – సినిమాల విషయంలో ఎలాంటి సినిమా అన్నది – అవి లోకానుసారమా కాదా అని నిశ్చయిస్తున్నాయి. [5]క్రైస్తవులు ఒకరి నిమిత్తం కట్టడలు విధించకూడదు. కానీ క్రైస్తవులు తన కోసం తాను కట్టడను ఏర్పరచుకోవచ్చు. “నేను క్షవరం చేసుకోను” లేదా “పేకాట ఆడను” అని చెప్పుకోవచ్చు. అలాగే తలిదండ్రులు పిల్లలకోసం కట్టడులను ఏర్పాటు చేయవచ్చు.